ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

విషాదాంతం

రచన: శ్రీయస్వి జోగారావు

వెంకట్రాయుడు గారు ఆనేక అప్పుడేమీత్యం తీసుకుని ఏసారో వాలు కుర్చీలో కూచుని వున్నారు. ఏకాంతంగా మళ్లా చలిజ్వరంలా ఎచ్చారు కవిగారు.

'అయ్యా వెంకట్రాయుడు గారూ! ఒక మంచి పరి కొత్త విషాదాంత నాటకం నిన్ననే పూర్తయింది. మీకు వినిపించాలని తీసుకు వచ్చాను. మీరు కాస్త ఓపికగా వినగలరంటే వినిపిస్తాను'

'పరవాలేదు ఇప్పుడే ఏర్పాటు చేసుకున్నాను రెండి కానిండి'.

కవిగారి ఉత్సాహం టక్కున చలిజ్వరంలా దిగి పోయింది. అయినకి కావ్య పఠనం మొదలెట్టడమా? మానడమా?అని సందేహం వచ్చి పడింది పాపం చివరికి తెగించి మొదలెట్టేశారు.

'ఏ నాటకం పేరు చండ ప్రచండం'

'అబ్బో'

'దీన్ని అచ్చు వేయిస్తాను. మీరు అభిప్రాయం చెప్పాలి'

'పరే దానికేం రెండి' అన్నట్టుగా చప్పరించేశారు వెంకట్రాయుడు గారు.

అలాగంటే మైత్రబదతరేమోనని కవిగారి ఊహ! కాని అబ్బో వెంకట్రాయుడు గారు ఎండ కాసినుడు!

'కథ వాయకుడు చండ సింహుడు కరవాలము తుళిపించుము ప్రవేశించును. అతడు ప్రతినాయకునుద్దేశించి— ఓ! ఓరీ దౌర్జండ కుండాతి దోహం గర్వ దురోద్దగ్ధా! దుష్ట కార్య కారంగా! ప్రచండ దీప్త నీ కండ కారణము'— ఎలా వుందండీ ఎత్తుగడ?' అని కవిగారు సత్తా ఎయించి తన కరవాలము తుళిపిస్తూ అడిగారు.

పక్క గదిలో ఉయ్యాల్లో పడుకున్న వెంకట్రాయుడు గారి పిల్లాడు కేవ్వు మన్నారు.

'ఇంకాస్త కీచ్చిండి' అన్నారు వెంకట్రాయుడు గారు. 'అంటే ఆ చిట్టి పీపుడు చొరగని దట్ట మైన కుట్ర ఎట్టడంలో ఒక కోమంచి ఒక స్త్రీ అత్త వాదము కర్ణ గోచరముగాగా వాయుకుడడన ఇరిక్రమించును. అక్కడి వాయుక 'కటు కటూ! ఏది నేమంచును...!' ఏమండి వెంకట్రాయుడుగారు ఇక్కడే ఎట్టుడ అంటే ఎలా వుంటుందంటారు?'

'ఏడ్చిపుట్టుండి— వాయుక'

అన్నారు వెం. రా. గారు సీరియస్గా.

అంతలో వెంకట్రాయుడి గారి పిల్లాడు భిగ్గరగా ఏడవడం మొదలెట్టాడు.

'ఆ ఏదీ మీల్ల ఆ మాట'

'కటు కటూ! ఏది నే మంచును!

'ఐస్! కానివండి'

ఆ గుంటడు గుక్క తిరక్కుండా కింకరెడుతున్నాడు. కవిగారు విసుగ్గా 'అబ్బబ్బ ఈ పిల్లతోళ్లండి వేళా పేళా చూసుకోకుండా ఏడుస్తారు' అన్నారు.

'అయ్యా ఇది వాపోర్తను. మీ రనేస్తున్నారు. అయినా వేళా పేళా చూసుకోకుండా పెద్దవాళ్లం తమనే ఎన్ని సమలు చెయ్యడం లేదు గనుక!'

'అయ్యా వెంకట్రాయుడు గారూ! క్షమించండి. ఇవాళ్టికి సెలవిప్పించండి. వీళ్లతో మళ్లీ సాయత్రం ఏర్పడితే బాగుండుమ' అని మనస్సులో దర్శనం చేసుకుంటాను' అని పాతాళ్తుగా లేవారు కవిగారు.

ఓ పేడ కలిసొచ్చిందని తృప్తి పడ్డారు వెంకట్రాయుడు గారు.

ఆ దెబ్బతో కవిగారు మరింకరాదను కున్నారు.. వెంకట్రాయుడుమనారు. కాని అతనా యితణ్ణి మించిన దేవాంతకుడు మన్నాడే వచ్చాడు. అయితే పాపం ఎంతసేపుమాట్లాడినా ఆనాటక ప్రస్తావం ఎటుకు తీసుకురాకుండా వున్నాడు. వెంకట్రాయుడు గారే అవును ఎత్తుతారేమో చూదామని గుంభనగా వూరుకున్నట్టున్నారు కవిగారు. సంగతి గ్రహించారు. వెంకట్రాయుడు గారు. ఆయన అంతకన్నా గంభీరంగా వూరుకున్నారు. ఆవిషయం తోకి పోకుండా—'అయితే తీయనా?' అని మళ్లా ఎక్కడుందు కుంటాడో అని ఆయన బెంగ.

ఎట్ట కేళకు విధేక కవిగారే అందుకున్నారు 'అయ్యా వెంకట్రాయుడుగారూ ఇవాళ మా నవకళానికేతనం వార్షికోత్సవం. అందుకని ఈ రాత్రి నా తాజా నాటకం ప్రదర్శించదలిచాం. తమలాంటి సాహిత్య రసికులు, విమర్శకాగ్రేసరులు తప్పకుండా ఏయి చెయ్యాలి' అంటూ పాపం ప్రాధేయంగా వెంకట్రాయుడుగారికి కరపత్రంతో పాటు ఒక కాంప్లిమెంటరీ టిక్కెట్టు గూడా సమర్పించి కున్నారు.

వెంకట్రాయుడు గారు కరపత్రం చూసినను— అందులో 'చండ సింహుడు (హీరో)'— అని దాని కెదురుగా పాపం కవిగారి పేరే అచ్చుగుద్దబడి యున్నది. పైగా ఆయన పాపుడుగా, ప్రతిమాలుతూ కాంప్లిమెంటరీ టిక్కెట్టు గూడా యిచ్చుకున్నా డాయెను. మరి నాటకానికి వెళ్ళక తప్ప లేదు. వెంకట్రాయుడి గారికి.

నాటకం అయిపోయింది. పాపం చివరిదాకా వున్న కొద్ది మంది ప్రేక్షకులూ దబదబా వెళ్లి పోయారు. వెంకట్రాయుడు గారు మాత్రం ఇంకా హాల్లోనే వున్నారు. కోటా సగం సగందుక్కుని కవిగారు వెంకట్రాయుడి గారి దగ్గిరకి వరిగెత్తు కొచ్చారు. 'ఏమండీ నాటకం ఎలా వుంది?' అని ప్రశ్నించారు ఆయన. 'ఇంకా హా రెయిక్కుపుండేపోయారు?' 'అని కాని అడిగితే బాగుండదనను కున్నాను వెంకట్రాయుడుగారు. అలాకాని అడిగితే చెబుదామను కున్నాను 'ఈ కుర్చీలింకెక్కడో నా ఏర్స్రా పోట్లం పడి పోయింది. వెతుక్కుంటున్నా' అని.

కవిగారు మళ్లీ ప్రశ్నించారు.నాటకం ఎలా వుందనీ. 'అప్పుడు కాస్త విషాదాంతంగా వుండ పొద్దున్నే యింటి దగ్గర పాపకాశంగామాట్లాడు కుందాం' అని వెం. రా.గారి సమాధానం.ఆయన కవిగారి కేదో గట్టిగా పాఠం చెప్పాలనుకుంటున్నారు మనస్సులో.

'అదేమిటండి నాటకం చాలా బాగుందనే అందరూ అంటే విషాదంగా వుందింటారు మీరు? అని కవిగారి ప్రశ్న.

'బహుశా ఇంటి దగ్గర విద్దర పట్టని వాళ్లెవరో అలా అనుకుని వుంటారు.' చేల వంటలు కొయ్యలు చెప్పుగాదె' అని పామెత. అలాగు 'నాటకము వస చెప్పుట వాటుగాదె' అని మరో గానండి? ప్రాచీన భారతీయ రూపకాల్లో భాసుడి ''ఊరు భంగం'' తప్పితే మరి విషాదాంతమేలేద గదండీ' అని యెత్తుకున్నారు కవిగారు.

'అబ్బే ఊరు భంగం కూడా అసలు విషాదాంతం కాదు. అక్కడ దుర్యోధన పాత్రతో సామాజికులకు సానుభూతి కలగాలని భాసు ద్రుద్దేశించినట్లు లేదు. దుర్యోధనుడిలో విషాదనాయక లక్షణం నిక్షేపించడానికవకాశం వున్నామరి భాసుడా ప్రయత్నం చేసినట్లు కనబడదు.అసలందులో దుర్యోధనుడు కాదు నాయకుడు. అది భీమ నాయక మని నా అభిప్రాయం. ఆ నాటక దర్శనం వల్ల సామాజికులకి ప్రధానంగా స్వురించేది విషాదం కాదు. దుర్యోధనుడు దుష్టుడు, విష్ణు దూషకుడు—అతని పతనం ప్రదర్శించడమే కవి వుద్దేశం. అంచేత కొంత మంది పండితులే ఆపాపా పడినట్లు అది విషాదాంతం కాదు ప్రహసనం మాత్రమే . ఏదో రీతికి మాటికి జత్తు పీక్కుంటూ'హా !హతవిధీ'అంటూనాలుగు సార్లు జబ్బలు చరుచుకుని స్వగతాలు పఠించి ధణ తెగర గొట్టేసినంతమాత్రాన వాడు విషాదాంతనాయకుడైపోడు..

ఒథెల్లో, హామ్లెట్టు,కింగ్ లియరులా ంటి ఒక్కనాయకుడు లేడు మన ప్రాచీన రూపకాల్లో, వాటిలో విషాదాంతాలు మచ్చుకు కూడాలేవనే నావిశ్వాసం' అన్నారు వెం. రా. గారు.

'అయితే మరి దానికి కారణం కావ్యాలో అడిసి మధ్యంలో, అంతమందూమంగళ ప్రదాలుగానేవుం డాలిఅధికారి వధంఎక్కడా నూహింపబడకూడదు. అని మన ప్రాచీనులనడమేనాంటే? అసలు— శాంతి తత్త్వ ప్రవణమైన ప్రాచీన భారత జాతి ప్రకృతికి విషాదాంతాలు సరిపడ వనుకుంటానా'

'మొదటి సంగతి నాకీ సర్వ మంగళవాదంలో నమ్మకం లేదు. వధవంటి ఘోర దృశ్యాలు రంగంమీద ప్రదర్శించటం కష్టమనీ, అది చూచిన వారి హృదయంలో అవాంఛ నీయమైన ఉద్వేగం కలిగిస్తుందనీ ఆలంకారికులు భావించడం సముచితమే అయినా మన ప్రాచీన రూపకాల్లో వధ ప్రసక్తమైనవి లేకపోలేదు.అందుకు భాసుడే ఊరుభంగం, బాల చరితాలే తార్కాణం. అయితే అందులోని దుర్యోధన కంసాదులు ప్రతి నాయకులు మాత్రమే. నాయక వృత్తి ప్రసక్తముల్లేని నాటకాలా అసలే లేకపోలేదు. నాగానందంలో జీమూత వాహనుడు మధ్యలో కోరి మరణిస్తాడు కాని మళ్లా బతికేస్తాడు లేండి. ఇక మన జాతిప్రకృతి అంటే జాతి అంటే కేవలం మన పండితులు మాత్రమే కాదుగదా. జన సామాన్యంలో మంచి ప్రచారంలో వున్న వీర గాథలను పరిశీలించండి. ఎదా పూరణకి మన పల్నాటి వీర చరిత్ర(బాలచంద్ర యుద్ధం) కాటమరాజు కథ, కుమార రామున కథ,బంగారు తిమ్మరాజు కథ, దేసింగురాజు కథ మొదలైన జానపద వీరకథా పద్యాళ్యాయిలను చూస్తే అవన్నీ అచ్చంగా విషాదాంతాలు. అందులోనాయకుల్లో ఆ లక్షణాలు సమృద్ధిగా కనబడతాయి. ఆ కథలన్నిటిలోనూ ఆ నాయకులు మరణిస్తారు. వారిపై జన సామాన్యానికి చాలా సానుభూతి వుంది. ఆ కథలు విన్న జన సామాన్యంలో కంటతడి పెట్టని వారుండరు. అయినా వాళ్లు చెరి కోసుకొని మరీ వింటుంటారా కథలను. మరి దీనికే మంటారు.? '

' పోనీ రూపకాలో! మనకి విషాదాంతాలు లేవుకదండీ అది మనకి పాశ్చాత్య ప్రసాదమే. వాటిలో మనస్సును ఉగ్రబట్టేసే మహత్తర గుణమేదో వుంది. అంచాత ఇక మీద నేమ్రాసే నాటకాన్నిటినీ ఎరక పెట్టి విషాదాంతాలే చేసేయ్యాలను కుంటున్నాను.'

'అంటే మీ నాటక ప్రదర్శనలనే కాకుండా రచనలను గూడా విషాదాంతాలు చేసేస్తారన్న మాట బాగుంది మన కిది వరకు విషాదాంతాలు లేవు. కాబట్టి ఇక మీద రాసేవన్నీ అలాంటివే కానా?' అయితే మనకి లేనివి చాలా వున్నాయి. మన రాష్ట్రంలో ప్లేగు వ్యాధి లేదు. దాన్నిబట్టి బాయినుంచి దిగుమతి చేసుకుందామా? అయ్యా కవిగారూ! ఇంతెందుకు అసలు సంగతి నాకుతోచిన్న మాట ఒకటి కచ్చితంగా మనవి చేసుకుంటున్నాను దయ చేసి సావధానంగా చిత్త గించండి. ప్రాచీన భారతీయ వాఙ్మయ వర్ణన లో కావ్యాల్లో విషాదాంతాలా, మోదాంతాలా అని రెండు లేవు. సర్వ కావ్య ప్రయోజనమూ ఆనందమే. అంటే భారతీయ ఉద్యమంలో సర్వ వాఙ్మయమూ మోదాంతమే. ఆ ఆనందం తాత్కాలికంగా ఉపాధి భేదాన్ని బట్టి శృంగార రసమనీ, కరుణరసమనీ ఇలా భిన్నరూపంగా భాసిస్తుంది. అంతమందు అన్ని రసాలూ ఆనంద పర్యవసాయులే విషాదం అంటే శోకమన్న మాట. అది మన రుచుల్లో ఒకటైన కరుణమునకు స్థాయి భావం.కరుణ రసమంటే కడమ రసాలకంటే ఎక్కువగా అనుభూతికి రుచిత స్ఫూర్తి కలిగిస్తుంది. అందుకే మహాకవి భవభూతి 'ఏకోరసఃకరుణఏవ' అన్నంత వరకూ నరసాగేడు. అయితే కరుణమునకు రసత్వ స్థితి నిచ్చే లక్షణం సలక్షణంగా పట్టేవీ మరి కొన్ని వున్నాయిగదా శృంగారాదులు, పాశ్చాత్యుల జీవిత మనే నాణ్యం యొక్క బొమ్మా బొరుసూ అయిన కష్టం సుఖమూ,లేక శుభం అశుభమూ, లేదా మోదం విషాదమూ, అనే యీ రెండు భేదాలే వాఙ్మయంలోనూ ప్రధానంగా గ్రహించారు. భారతీయాలంకారికులు మరింత సూక్ష్మ విశ్లేషణం చేసి విషాదాన్నొక ప్రముఖ రస భావపదార్థంగా మాత్రం గ్రహించి మరి కొన్ని రసాలను పరిగణించి అఖరికి అన్ని రసాలా సర్వ వాఙ్మయమూ ఆనందంలోనే పర్యవసిస్తాయని మరో మెట్టు పైకి పాకేరు.నుమ్మవూ, సునిశితమూ అయిన ప్రాచీన భారతయాలంకారిక దృష్టిలో వాఙ్మయంలో విషాదాంత మోదాంత లనే విభేదానికి తావే లేదు. ఏరస ప్రధానమైన కావ్యమైనా అంత - మం దు ఆనంద ప్రదాయకమే 'కాబట్టి విషాదాంత మన్న మాట అర్థరహితం. కావలిస్తే ఆయా రసాలకు గల ప్రాధాన్యాన్ని బట్టి ఇది శృంగార కావ్యం,ఇది హాస్యకృతి, ఇది విషాద (కరుణము) కావ్యం అని యిలా వ్యవహరించు కోవచ్చు. అంతే. ఏవో నాకు తోచిన మాట మనవి చేశాను సుమండీ అటుపై మీ యిష్టం'

'ఎంత మాట హృదయ పూర్వకంగా చెబుతున్నాను— మీరాడిన ప్రత్యక్షరమూ సత్య ప్రమాణంగా ఒక సిద్ధాంత ప్రవచనం. అయితే మరి నా నాటక రచన, నాయక పాత్ర నిర్వహణల గూర్చి మీ అభిప్రాయం సెలవిచ్చారు కాదు '

'రచనకే రమ్యంగా వుంది. సంభాషణలు చకచక సాగేయి. పద్యాలు పకడ్బందీగా నడిచాయి. అయితే, క్షమించండి, మీ నాటకం మీరను కున్నట్లు ఎలా విషాదాంతం కాదో అలాగే మీరు నిర్వహించినది నాయక పాత్ర కాదు నావుద్దేశంలో'

'అదేమిటండోయ్ అసలుకే ఎసరు పెడుతున్నారే! నేను ధరించింది నాయక పాత్ర ఎలా కాకుండా పోతుంది' అని కవిగారు మళ్లా విషాదంలో పడ్డారు.

'మీరు నిర్వహించింది చండ సింహుని పాత్ర. మీకథలో చండసింహుని ప్రియురాలిని ప్రచండ సింహుడు తీసుకు పోతాడు. అంచాత చండ సింహుడు, ప్రచండ సింహుడు ప్రతి నాయకుడూ అని అనుకుంటున్నారు. అదే పొరపాటు. ఒక స్త్రీపై సింహుని మైన హక్కు గలవాడునాయకుడూ, లేవదీసుకు పోయినవాడు ప్రతి నాయకుడూ అనుకోడం ఒక పరిపాటి అయిపోయింది. అయితే మీ కథలో ఆమె చండ సింహునికి ప్రియురాలైతే కావచ్చును గాని ఆమెకు చండ సింహుడు ప్రియుడు కాదు. అతనంటే యిష్టం లేదు ఆమెకు. ఆమె చిన్నప్పటి నుంచీ ప్రచండ సింహుడినే ప్రేమించింది. అంతే దురదృష్ట వశాత్తు దూర దేశాలకి యుద్ధ నిమిత్తంగా వెళ్లిపోయిన ప్రచండ సింహుని వార్త ఎప్పటికీ తెలియక పోవడం మూలాన చండ సింహుడు మోసం చేసి చేపట్టడం జరిగింది. మళ్లా ప్రచండ సింహుడు స్వదేశానికి రాగానే ఆమె అతని దగ్గిరికి కోరి స్వయంగా ఇచ్ఛా పూర్వకంగా వెళ్లిపోయింది. అతను రావణాసురుడు సీతను తీసుకు పోయినట్లు తీసుకు పోలేదు, వారి ప్రేమ ఉభయమై నిష్టమై నదనే నిరూపించారు మీరూ. అలాంటప్పుడు ప్రచండసింహుడే విలన్ అని నా అభిప్రాయం'

'అయితే మధ్యలో చచ్చిపోయాడు గదండీ! ప్రచండ సింహుడు. చండసింహుడు చివరిదాకా వున్నట్టే.మరి నాయకుడంటే నాటకం చివరిదాకా వుండొద్దు టండీ'

'ఎందుకూ తెర దించడానికా? ప్రచండ సింహుడు మీరు, మీరంటే మీరు కాదు, చండ సింహుడు చంపిస్తే చచ్చి పోయాడు. నాయకు డంటే నాటక ప్రయోజన ఫలస్వామ్యం పొందే వాడు, కథను ఎదటికి నడిపే వాడు అనగా తనలోతాను తిరుగుతూ సూర్యుని చుట్టూతిరిగి నట్టు కథ తాను ఎదటికి పరిక్రమిస్తూనే ఆపరిక్రమణంలో ప్రభావ పరిధిని అంటి పెట్టుకుని వుంటుందో వాడూ నాయకుడంటే. ఈ కథలో సంధ్యా(నాయిక)ప్రణయం ప్రధానభావకేంద్రం. తత్ఫలస్వామి ప్రచండ సింహుడు. అతడు మధ్యలో చనిపోయినా ఏనుగు బతికినా వెయ్యి, చచ్చినా వెయ్యి అన్నట్టు అతని చావే జాలియస్ సీజరు నాటకంలో సీజరు చావులాగ కడమ కథలోమరి ప్రముఖమై కథను ఎదటికి నడిపించింది. చండ సింహుడుత్తనే జీవచ్ఛవం లాగు చివరంతా మిగిలి వున్నాడు'

'మరి వాడిని మాత్రం మిగిల్చినా? చివరికి వాడూచచ్చి పోయాడుగా? పాపం సగం చచ్చి యీ మాట అన్నాడు. కవిగారు.

'చావకేం జేస్తాడు? పాపం వాడి చేవా మిగల నివ్వ వలసింది మీరు'

'మరి పాయాటిక్ జస్టిస్ (కావ్యసీతి) పాడు టండీ'

'పోనీ అపాపాత్ముడు చస్తే చచ్చాడు గాని వాడిని అమె చేత చంపించడం ఘోరం! ఆపాపం ఆవిడ కంటగట్టే బదులు వాడిలోనే ఏదో కొంత పశ్చాత్తాపం, పరివర్తనా కలిగి అంత సంఘర్షణ జరిగి చివరికి ఆత్మహత్య చేసుకున్నా డనిపించేస్తే తీరి పోయేది. మీ రాశించిన ఆ విషాదాంత నాయక లక్షణం గూడా కొంత పట్టి వుండేది వాడికి— తీర్పు ఇచ్చేసినట్టు చెప్పే శారు వెంకట్రాయుడు గారు.

నాటకం వ్రాసి నప్పుడూ, ఆడినప్పుడూ లేదు కాని పాపం ప్రస్తుతం ఆ లక్షణం చాలా పట్టింది కవిగారికి. అయినా మీమాంసభావుడు స్వతః మృదు స్వభావుడు, మంచి మనస్వి,జిజ్ఞాసువు, పోతువాదానికి కట్టు బడే తత్వం గలవాడూ కాబట్టి మోదాంతంగా పరిణ మించిన విషాదాంతాన్ని రెండు చేతులతో ఓడించి 'వెంకట్రాయుడు గారూ చక్కని పాఠం నేర్పినందుకు నేను నిజంగా మీకు కృతజ్ఞుడిని. మనః పూర్వకంగా నమస్కరిస్తున్నాను. నాకు వేళయింది ఇవాళ్టికి మరి సెలవిప్పించండి. అని లేచినుంచున్నాడు.

ఇంటో వెంకట్రాయుడి గారి పిల్లా డెందుకో గాని కిలకిల మన్నాడు.

వెంకట్రాయుడు గారు చిరునవ్వు నవ్వుతూ 'మరి నా అభిప్రాయం అడిగారు ' అన్నారు.

'అంతా అతి స్పష్టంగా అంటేసిండొట్టి ఎర చేతిలో పెట్టినట్టు చెప్పనే చెప్పారుగా. అబ్బో మీరు రాసేస్తినా ముక్కున మొగ మొటలంటే కుండా ఈ ఘోరంతోనే రాసేస్తారు. అయినా మరి దీన్ని అచ్చు వేసే ఘర్షేశం మీకు కున్నాసులెండి. సెలవ్ మరి '

పాపం కవిగారు వెళ్లి పోయారు. వెంకట్రాయుడు గారి కంఠంలో ఏదో గట్టు దికింపబడ్డింది. కవిగారు కూచుని లేచి వెళ్లిన చోటనే ఆయన నిలుచున్నే పాటువా రెండు కన్నీటి చుక్కలు రాలాయి. అవి మరి మోదబాష్పాలో విషాదశ్రు వులో!

నవకవి పరిచయం :

నండూరి రామకృష్ణమాచార్య

ఆంధ్ర విశ్వకళా పరిషద్ధాంధ్ర భాషాపీఠానికి శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు ఆచార్యులుగా ఉన్నప్పుడు 'ఉత్తమ శ్రేణిలో బి. ఎ. (ఆనర్సు) పట్టం పొంది, మ.దాసు విశ్వకళా పరిషత్తులో "తిక్కన ఐతిహ్యాము"పై పరిశోధన చేయుచు పశ్చిమ గోదావరి జీమవరం కళాశాలలో ఆంధ్రశాఖ కాచార్యుడుగా వచ్చి సుమారొక దశాబ్దము ప్రముఖ శిష్యులను కూర్చుకొని అనంతరం అనంతపురం ప్రభుత్వికళాశాలలో ఆంధ్రభాషా పీఠాధిపతిగా పనిచేస్తున్న శ్రీ నండూరి రామకృష్ణమాచార్యుల వారి కావ్య సంపుటి సాహిత్యారాధకులకు సంక్షిప్తముగా పరిచయము చేయబడినది.

ప్రతిభ, భారతి, కృష్ణాపత్రిక, త్రి వేణి ఆదిగాగల్గు ప్రముఖసాహితీ పత్రికా పతిత్వలోకానికి సుపరిచితులయిన రామకృష్ణమాచార్య లేఖిని నుండి వెలువడిన ఖండకావ్యం 'తారాతోరణము' చతుర్థ ముద్రణము ఆంధ్రలోకాని కందినది. పద్యకావ్యాలు పునర్ముద్రణయోగ్యతనే పోచు కోవి రోజులో తారాతోరణము నాలుగవముద్రణ పూర్తి చేసికోగలడం కవియొక్క అద్వితీయ నాక కవితయొక్క ఉదాత్తతనే నిరూపిస్తుంది. పర్వమానయుగంలో లభించే ప్రచారసాధనా లేమీ లేకపోయినా రామకృష్ణమాచార్య కావ్యం నాలుగుముద్రణలూ పొందగలిగింది.

ప్రతిభలో ప్రచురితమయిన 'ఉదాత్త సాహితీ సృష్టి' భారతిలో ప్రకాశితమైన 'కావ్య లోకము' రసజ్ఞ లోకానికే పులకలు పుట్టించినవి. అవి విమర్శవ్యాసాలే అయినా కవితాగద్య ఆ వ్యాసద్వయంలోపరువులవారి నవ్యాదయులకులవ్యోధం కలిగించాయి. త్రివేణిలో The Philosophy of Tikkana, Sakuntala of Kalidasa ప్రచురితమైనవుడు భారత సాహితి తమస్సులు ఒక్కసారి పులకిత హృదయంతో నిల్చివేస నయనాలతో ఆయనను తిలకించారు.

విద్యార్థి దశలో ఆయన వ్రాసిన ఛత్రపతి శివాజీ ఈనాడు విశ్వవిద్యాలయ విద్యార్థులకు పాఠ్యగ్రంథమే అయినది. వాస.నాచికి శివాజీలో సంగీత రసధనులను వెలార్చిన కవి సరస్వతీ సమారాధనలో కవిపూజ నిర్వహించాడు.

అక్కడే అంటా ధ్యయన—

యత్ర ధిషణా హృద్యదేయా అని.

హృదయానికి లోనగని మనస్సు ప్రపంచానికి వ్రళయమే తెస్తుం. దనేది సార్వకాలికసత్యమే. ఈ సత్యానికి నిదర్శన స్తంభాలుగా ఎందరో కుటిల రాజనీతిజ్ఞులూ, నాయకమ్మన్యులూ, నియంతలూ మనకనులయెదుట సాక్షాత్కరిస్తారు. నేటి వైజ్ఞానికజగత్తు, ఈ సూత్రానికి సజీవమైన ఉదాహరణ.

ఆశావాది

కావ్యప్రయోజన నిర్వచనలోనో "యశోర్థ కృతే వ్యవహారవిదే" అని ఆగక "శివేతరక్షతయే" అనికూడా అన్నాడు భారతీయ లాక్షణిక ఋషి. శివేతరక్షతి అక్షరంగాగల సాహితి తమస్సు కృష్ణ మాచార్య తన కావ్యంలో నిరాశనూ, నిస్పృహనూ ప్రబోధించక

"ఉదయభాను నవకోమల
కిరణోజ్జ్వల పూర్వదిశా
ముఖ ముక్తారాగ రచిత
రంగవల్లి"

అని తెలుగు తల్లిని కీర్తిస్తూ ఆమె వైభవం "నేటికినిగూడ తాంబురామీలలందు బ్రతికి యుండె" అని ముగిస్తాడు.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః—అనేది ఉపనిషత్పారాయణేళ పలికే వాక్యం. ఈ శాంతి పాఠమే శిల్పికగా ఉంచి వ్రాసిన ఖండికలో

ఓ! నవశాస్త్ర దారుణ
మహోగ్ర కఠోర వికార
ఘోర విజ్ఞాన వికాసమూర్తి!

అని స్థైంటిస్టును పిలిచి—

ఆకాశమున్నన్నక్షత్రపోలిక. . .
నేనవలె నీరాంతర్గత ప్రభవ
స్వీకారమ్మున విశ్వజేతవు
కాగలిగినావు కాని
జీవిత పేళి భూలోకంబున
మా మ వ త్వ ము న
అని గుండెగుద్ది అడుగుతూ
తుదకు ప్రాయియ మొకటే కొద్దువయస్యై
అని చెరిగి
"నిజాల ధరణి శాంత పరివర్తుతోడ
విశ్వమానవకల్యాణ వేదియగును"

అని నవభావుకులకు సందేశమే ఇచ్చి ఆశావాదం స్థాపించాడు.

వార్తమానీయ కవికిశోరాలకు చేసే హెచ్చరిక చూడండి—

స్వాదు కవిత్వ సంభరిత
శాంత సుధారస గాన సర్వరీ నాదము
నింపుచుండుము. . .
సభ్యతోన్మాద సుబాజగత్తు
విసినవిన్ విసకున్నను
చిన బోయినా!

అనే పద్యం చదివినప్పుడు చేమకూరి వెంకన్న వాపోయిన "సుమాలకుశ్రేణిను మెచ్చరేకిడా" అనే బాధామయ వ్యాంతపాటు "కాలో వ్యాయం నిరవధి రిపులాలస్థలీ." అనే క్షోభాతి కష్టర్ష్ణ ఫీమాకూడా ఈ కృతిపుక నినపించకపోవు. అయితే భవభూతి అలంకారాలంకారం కానీ, చేమకూరి నైరాశ్యం కానీ పాయమూపక సందేశ మాత్రంగానే ఇది వినిపించడంలో ఉన్నది రామణీయకత.

నవనికసిత దివ్యమరనేత్రంలో కవి ఆలోకిక కాంతిపుంజాలను ఆలోకిస్తా దనే లక్షణానికి లక్ష్యంగా—

ఛందోబద్ధములైన నవ్వస్తువులలో
సొదాయిని మాలికా సౌందర్యమ్ములు నిండె
కవిపిస్తున్నాయి.

స్వస్థం ఛందోబద్ధమైంది. అది సొదాయిని మాలా సంశోభితము. ఆపాతమాధుర్యంతో ఆలోచనామృతం లభించే కావ్య విధి.

కవితగా నేను కరగి పోగలిగినాను.

అంటాడు. ఆయన కవికాదు — కవిత. సుందరిని నిర్వచించగలం కాని సౌందర్యానికి నిర్వచన ముమ్మడా అలానే కవితకూడా అనుభవైకవేద్యమే. రమ్యార్థవ హృదయానికి అది అందుతుంది.

విశ్వ జనీనాలూ నుడికారాలూ
కావ్యంలో విశ్వజనీన సత్యాలు దాని కావ్య తత్వానికి సూచికలయితే నుడికారాలు దాని జాతీయతకు పట్టుగొమ్మలు.

"తనకు పదవి వద్దనలేదు శాతగారు"
"ప్రేమను కృతకముగ వంపనేయునిదల
ఈర్ష్య యువును తిరిగి జన్మ మెత్తుచుండు"
"యుద్ధ ములేనిదో బ్రతికి యుండురె
మర్త్యులు శాశ్వతమ్ములగదే"
"గండు మీసలపై నిమ్మకండు నిలువు"
"జలినిమాయు తల్లి తొలిపాలి కడపాలి"

వంటివే ఖండకావ్యంలో నయ్యాటలాడి నియ్యాలు నందినవి.

భావి కవితోద్యమంకూడా ఈయన కృతిలో సాక్షాత్కరిస్తూ నిరహరహితంగా నిలిచింది.

"ఓ రవలోక రాజ్ఞి!
"ఓ నవీన యోవన వయోరుచిరాంగి
"సిగ్గుల మొగ్గ . . .

వంటి రమణీయ రమణీ సంబోధనలతో కవిపిస్తారు వారు. ఇరువదియేడు శీర్షికలతో తారాతోరణము అవర్ణ కావ్య సంపుట.

ఈ ఖండకావ్యంలో "అజ్ఞాత కాంతేయము" "శీర్ణమేఖల" "శకుంతల నిర్గమనము" అనే శీర్షికలతో భారత కథలు వెలువడినవి.

రామాయణ, మహాభారతగాథలముద్రల నడ్డి భారతీయకవి ఉండడుకదే! ప్రగతి, నవ్యవాదులు, నాస్తికులు, అభ్యుదయోద్యమకవులు భారత, రామాయణ కథాగత పాత్రాంశముల ఉదాహరణ లేకుండ కృతి నిర్మించలేరు. వ్యాస, వాల్మీకుల మహాత్తర ప్రతిభా వ్యుత్పత్తుల సమ్మేళన శక్తి యది. రామకృష్ణమాచార్యకూడ భారత ముద్రతో ప్రభవించిన కవియే.

కుంతీకర్ణ సమాగమమే "అజ్ఞాత కాంతేయము", దుర్యోధనునితో కర్ణుని స్నేహసాన్నిహిత్యమే "శీర్ణమేఖల" శకుంతల కణ్వాశ్రమమును వీడుట "శకుంతలా నిర్గమనము" ఈ శీర్షికాత్రయముపై ప్రత్యేక సమీక్ష నవ్యాదయ హృదయాన్నిల్లి కాగలదు.

"సంగీతార్ద్ర మధుర సధుని కావ్యభావన పూర్ణా".

కాల్గేట్‌తో దంతక్షయం కాకుండా కాపాడుకోండి రోజంతా నోటినించి దుర్వాసన రాకుండాకూడా చేసుకోండి!

ఇందు చేతనగా: ఒకసారి తోమటంతోనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నూటికి 85 పంతుల వరకు దంతక్షయము లేకుండా చేసి, దుర్వాసన పోగొడుతుంది.

తోమడం చెయ్యగానే కార్బోలిక్ ఆమ్లసంబంధి ప్రమేయో పళ్ళు శోధనకొస్తుంటే ఆనేకమంది దంతక్షయం కావడం అగిపోతుందనీ, దంత వ్యాధులు తగ్గిపోతాయనీ ఇది అభ్యర్థ విశ్వసిస్తుంది. పళ్ళు చాలా చెడిపోవాలనీ, దుర్వాసన రావడానికి కారణం ఆ కణములే. కాల్గేట్‌తో పళ్ళు తోమడమంటే పిల్లలకి కాలా కనదు. ఎందుకంటే కారమంది పళ్ళు కాలా చేపు అంటే పిప్పరమెంటు కాకపోతే ఇక వెరి కోసుకుంటారు.

కాల్గేట్‌తో పళ్ళు తోమడం అలవాటైతే, కాల్గేట్ పళ్ళపొడివల్లకూడా కన్నీ లాభాలూ ఉన్నాయి ...ఒక దన్నా కాన్నీ నెలలు వస్తుంది.

COLGATE TOOTH POWDER

కాల్గేట్‌తో పిల్లలూ పళ్ళు తోముకోండి.
✔ దంతక్షయం కాదు
✔ దుర్వాసన ఉండదు
✔ దంతాలు మల్లె పువ్వులాగ ఉంటాయి

COLGATE DENTAL CREAM

తెల్లని పళ్ళకోసం, నోటి శుభ్రత కోసం....ప్రపంచంలో మనే టూత్ పేస్టుకంటె కాల్గేట్‌నే హెచ్చుమంది కొంటారు.

రవికవికి జోహారులు

సాయంకాలం గంగానదిపై నావలు వరుసగా పోతూన్నాయి.తెల్లనితెరల్లో గాలి నింపుకుని గంగానది శుభసందేశాన్ని అందిస్తూ నీటిలో గోటులా సాగిపోతూన్నాయి. అస్తమించేసూర్యుని స్వర్ణకాంతిలో గళగమ్మతల్లి కిలకిలా నవ్వుతోంది, చల్లగా మెల్లగా నడుస్తూ వాయుదేవుడు ఆమెతో విలాసంగా మాట్లాడుతూన్నాడు. మధురాతి మధురమగు పిల్లతో, మత్తెక్కించే పూలతో మాడముచ్చటగు పవ్వనివెన్నెల్లు ఆమెను ఆహ్వానిస్తూన్నాయి. కొమ్మ కొమ్మకూ ఎగిరి చిలారు కొమ్మనువేరే క్రొంజిగుళ్లు తినే కోకిల తీయగా స్వాగత గీతాలు పాడుతూన్నది. నదీతీరాన విహారార్థం వెళ్లే ఏ వ్యక్తి అయినాసరే ఆనందం పట్టలేక దానిని బయటికి వ్యక్తపరిచేందుకు ప్రయత్నిస్తాడు. ఇక నుకవియగు రవికవి సంగతి చెప్పనక్కరలేదు. ఆనందం పట్టలేక ఆయన —

"మురితె పహిన అమి సుందోర్ భువన
మానజేర్ మజె అమి బ